RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | గురువారం, జూలై 16, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 83 | పేజీలు: 8 | వెల : రూ.1




**కాజీపేటలో నెక్స్ట్ జనరేషన్ ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ కేంద్రం.. 95% పూర్తైన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్**

## ముంబయి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



హైదరాబాద్/ముంబయి, జూలై 15 (వాయిస్ టుడే): ముంబయిలోని లికోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలోలి కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న ఆయన ఆసుపత్రి నుంచి నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసానికి చేరుకోనున్నారు. వైద్యుల సూచన మేరకు లిమరో మూడు వారాల తర్వాత ఫిజియోథెరపీ ప్రారంభించాల్సి ఉంటుందని, శస్త్రచికిత్స జరిగిన భుజం పూర్తిగా సాధారణ స్థితికి చేరుకోవడానికి లిలిసుమారు నాలుగు నెలల సమయం పడుతుందనిలి వైద్యులు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, విశ్రాంతి తీసుకోవాలని వైద్య బృందం సూచించినట్లు సమాచారం.

## నేపాల్‌లో జెన్ జీ రచ్చ



ఖాట్మాండుజూలై 15 ( వాయిస్ టుడే) : నేపాల్ రాజకీయాల్లో సంచలన మార్పులతో అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న కొత్త ప్రభుత్వానికి కేవలం మూడున్నర నెలలకే తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదురవుతోంది. గత సెప్టెంబర్‌లో జెన్-జి నడిపిన ఉవ్వెత్తున లేచిన ఉద్యమం అప్పటి కేపీ శర్మ ఓలీ ప్రభుత్వాన్ని కుప్పకూల్చింది. ఆ యువ విప్లవం సృష్టించిన ప్రభంజనంతోనే మార్చిలో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ఏకంగా 182 స్థానాలను గెలుచుకుని చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. దీంతో కాఠ్‌మాండూ మాజీ మేయర్, యువ నేత బాలేంద్ర బాలెన్ షా ప్రధానమంత్రిగా పగ్గాలు చేపట్టారు. కానీ, ఏ యువతైతే తమ ఆకాంక్షలను నెరవేరుస్తాడని ఆయన్ను పీఠంపై కూర్చోబెట్టిందో, ఇప్పుడు అదే యువత ఆయన తీసుకుంటున్న

(మిగతా 2వ పేజీలో)

## హుస్సేన్ సాగర్ సమీపంలో భారీ ప్రాజెక్టు.. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు హైకోర్టులో ఊరట



- హుస్సేన్ సాగర్ ఎఫ్‌టీఎల్ ప్రాజెక్ట్ విషయంలో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఊరట
- ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తెలంగాణ హైకోర్టులో అనుకూల తీర్పు
- చట్టపరమైన వివాదాలతో ఆలస్యమైన పనులు వేగవంతమయ్యే అవకాశం

## తెలంగాణలో వింత వాతావరణం.. 5 జిల్లాలకు ఉక్కపోత హెచ్చరిక!



- తెలంగాణలో జులై 22 వరకు పొడి వాతావరణం
- 5 జిల్లాల్లో వేడి, ఉక్కపోత ఉంటుందని ఐఎండీ హెచ్చరిక
- రాష్ట్రంలోని 28 జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం
- పలు జిల్లాల్లో వర్షాభావం, హన్మకొండలో 65 శాతం లోటు నమోదు

## తెలంగాణలో ‘ఎస్ఐఆర్’ గడువు పొడిగింపు



- తెలంగాణ, కర్ణాటక సహా 4 రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగింపు
- ఇంటింటి సర్వే కోసం బూత్ లెవల్ అధికారులకు అదనపు సమయం
- తెలంగాణలో ఆగస్టు 10న ముసాయిదా, అక్టోబర్ 12న తుది జాబితా
- కర్ణాటకలో ఆగస్టు 17న ముసాయిదా, అక్టోబర్ 19న తుది జాబితా విడుదల



## కార్మిక సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

### బ్రిక్స్ వేదికపై మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, జూలై 15 (వాయిస్ టుడే): ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కార్మికులే వెన్నెముక అని, వారి సంక్షేమం, భద్రత, గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని తెలంగాణ కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు ఉ భూగర్భ శాఖ మంత్రి లిడాక్టర్ జి. వివేక్ వెంకటస్వామిలి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మారియట్ హోటల్‌లో బుధవారం జరిగిన లిబ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరం సమ్మిట్--2026లిలో “బ్రిక్సం దేశాల్లో ఉత్తమ త్రైపాక్షిక విధానాలు” అంశంపై నిర్వహించిన సమావేశంలో మంత్రి ప్రసంగించారు. మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం--యాజమాన్యం--ట్రేడ్ యూనియన్ల మధ్య సమన్వయంతో తెలంగాణ అమలు చేస్తున్న త్రైపాక్షిక విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పరిశ్రమలు, యాజమాన్యాలు, కార్మిక సంఘాలతో నిరంతరం చర్చలు జరిపి పారిశ్రామిక వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో పారిశ్రామిక శాంతి నెలకొని, పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందన్నారు. కృత్రిమ మేధ (AI), ఆటోమేషన్, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో

(మిగతా 2వ పేజీలో)

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే రేపటి తెలంగాణ నిర్మాతలు: సీఎం రేవంత్



వనపర్తి, జూలై 15 (వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులే రేపటి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. లి”పలుగు, పార పట్టిన చేతులే కలాలు పట్టి తెలంగాణ రాత మార్చాలి”లి అని ఆయన విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్టు 15 నాటికి ఎడ్యుకేషన్ కిట్లు

రాష్ట్రంలోని లి27.50 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రూ.1,000 కోట్లకు పైగా వ్యయంతో తొమ్మిది రకాల వస్తువులతో కూడిన తెలంగాణ ఎడ్యుకేషన్ కిట్లను ఆగస్టు 15 నాటికి అందజేస్తామనిలి సీఎం ప్రకటించారు. కిట్ల నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలను వాట్సాప్ ద్వారా స్వీకరించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

### కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచి కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

### ఉపాధ్యాయుల సంక్షేమానికి చర్యలు

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లి16 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు, లిలి10 ఏళ్లుగా నిలిచిపోయిన బదిలీలనులి పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే 317 జీవో వల్ల విడిపోయిన కుటుంబాలను ఒకచోట చేర్చే చర్యలు తీసుకున్నామని చెప్పారు.

### విద్యా రంగంలో తెలంగాణ పురోగతి

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన లిపర్‌ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 36వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరుకుందనిలి సీఎం తెలిపారు. అయితే ఇదే లక్ష్యం కాదని, రాష్ట్రాన్ని తొలి రెండు స్థానాల్లో నిలిపేందుకు మరింత కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

### ఉపాధ్యాయులకు విదేశీ శిక్షణ

ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు ఇప్పటికే లి50 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపించామని, వచ్చే ఏడాది మరో లిలి150 మంది టీచర్లను పంపనున్నట్లులి వెల్లడించారు.

### స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యం

ఏఐ (కృత్రిమ మేధ) విప్లవం నేపథ్యంలో యువతలో నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. విద్యార్థులకు లిజర్మన్, జపనీస్ వంటి విదేశీ భాషలులి నేర్పించి అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాలకు సిద్ధం చేయాలని సూచించారు.

### ప్రతి విద్యార్థిపై రూ.1.08 లక్షల వ్యయం

ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై లిఏటా రూ.1.08 లక్షలులి ఖర్చు చేస్తోందని పేర్కొన్న సీఎం, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచే డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, శాస్త్రవేత్తలు తయారై తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.




## సగం మంది టీచర్లే టెట్ పాస్

హైదరాబాద్, జూలై 15, ( వాయిస్ టుడే) : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు విడుదలవగా.. రాష్ట్రవ్యాప్తంగా కేవలం 43.94 శాతం మంది అభ్యర్థులు మాత్రమే అర్హత సాధించి తీవ్ర నిరాశపరిచారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ అధికారికంగా ఈ రిజల్ట్స్‌ను విడుదల చేయగా.. పరీక్ష రాసిన 1.15 లక్షల మందిలో సగం మంది కూడా క్వాలిఫై కాలేకపోయారు. ముఖ్యంగా ప్రస్తుతం విధుల్లో ఉంటూ పరీక్ష రాసిన ఇన్-సర్వీస్ ప్రభుత్వ ఉపాధ్యాయులలో ఏకంగా 14,814 మంది ఫెయిల్ కావడం విద్యాశాఖను దిగ్భ్రాంతికి గురిచేసింది. వీరంతా 2028 ఆగస్టు వరకు పాస్ కాకపోతే వీరి ఉద్యోగాలు పోయే అవకాశం ఉంది తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఫలితాలు విడుదల అయ్యాయి. ఈసారి ఫలితాల్లో అభ్యర్థులు తీవ్రంగా నిరాశపరిచారు. పరీక్ష రాసిన వారిలో సగం మంది కూడా క్వాలిఫై కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 43.94 శాతం మంది మాత్రమే అర్హత సాధించారు. హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లో టెట్ కన్వీనర్ జి. రమేశ్, టెట్ డైరెక్టర్ రేవతిరెడ్డిలతో కలిసి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. మొత్తం 1,15,028 మంది పరీక్షకు హాజరుకాగా.. కేవలం 50,544 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. ముఖ్యంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు అయితే సగం కంటే తక్కువ మంది పాస్ కావడం గమనార్హం.సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టుల కోసం నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

గురువారం, జూలై 16, 2026

# కార్మిక సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం



ట్రేడ్ యూనియన్ల పాత్ర మరింత కీలకమైందన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు నైపుణ్యాభివృద్ధి, ఉత్పాదకత పెంపు, సాంకేతిక మార్పులకు కార్మికులను సిద్ధం చేయడంలో కూడా ట్రేడ్ యూనియన్లు భాగస్వాములు కావాలని సూచించారు.

### గిగ్ వర్కర్లకు ప్రత్యేక చట్టం

దేశంలోనే గిగ్, ప్లాట్‌ఫార్మ్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చిన తొలి రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని మంత్రి తెలిపారు. ఈ చట్టం ద్వారా గిగ్ కార్మికులకు నమోదు, సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు, ఫిర్యాదుల పరిష్కారానికి చట్టబద్ధమైన వ్యవస్థ కల్పించామని చెప్పారు.

### 120 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతకు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా లి120 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ూుజం)లి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో కృత్రిమ మేధ, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్, కేర్ ఎకానమీ తదితర రంగాల్లో ప్రపంచ స్థాయి శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.

### టామ్‌కామ్ ద్వారా 14 వేల మందికి విదేశీ ఉద్యోగాలు

తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ (ుూవీజూవీ) ద్వారా ఇప్పటికే లి16 దేశాల్లో సుమారు 14 వేల మంది యువతకు విదేశీ ఉద్యోగాలులి కల్పించినట్లు మంత్రి తెలిపారు. కౌన్సెలింగ్, నైపుణ్య పరీక్షలు, విదేశీ భాషా శిక్షణ, వీసా సహాయం, ఉద్యోగ ధృవీకరణ వంటి సేవలు అందిస్తూ అక్రమ నియామకాలను అరికడుతున్నట్లు చెప్పారు.

### మహిళల సాధికారతకు ప్రాధాన్యం

మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ముఖ్యంగా నర్సింగ్, కేర్‌గివింగ్ రంగాల్లో విదేశీ ఉద్యోగాలకు మహిళలను టామ్‌కామ్ ద్వారా పంపిస్తున్నట్లు మంత్రి వివరించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) పేర్కొన్న "సామాజిక న్యాయం ద్వారానే శాశ్వత శాంతి సాధ్యం"లి అనే సిద్ధాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాల ప్రతినిధులు తెలంగాణలో అమలు చేస్తున్న కార్మిక సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, విదేశీ ఉపాధి కల్పన, త్రైపాక్షిక పారిశ్రామిక సంబంధాల నమూనాను అభినందించారు. కార్యక్రమం ముగింపులో మంత్రి వివేక్ వెంకటస్వామి బ్రిక్స్ దేశాల ప్రతినిధులను శాలువాలతో సత్కరించగా, విదేశీ ప్రతినిధులు కూడా ఆయనను సన్మానించారు.

# కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసిన కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.. సీసీఐ ఆదిలాబాద్ పునరుద్ధరణపై వినతి

న్యూఢిల్లీ, జూలై 15 (వాయిస్ టుడే): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి లికే.టి. రామారావు (కేటీఆర్)లి నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి లిహెచ్.డి. కుమారస్వామినిలి బుధవారం న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు లివద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి లిలిజోగు రామన్న, పార్టీ నాయకుడు లిలిజాన్సన్ నాయక్‌లి, పలువురు కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆదిలాబాద్‌లోని లిసీసీఐ (సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కర్మాగారాన్ని పునరుద్ధరించాలనిలి కోరుతూ కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఈ కర్మాగారం పునఃప్రారంభం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, ప్రాంతీయ పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడుతుందని ప్రతినిధి బృందం వివరించింది. వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, ప్రతిపాదనను పరిశీలించి సంబంధిత అంశాలపై సానుకూలంగా స్పందిస్తామని హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.



# కాజీపేటలో నెక్ట్స్ జనరేషన్ ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ కేంద్రం.. 95% పూర్తైన మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్

వరంగల్, జూలై 15 (వాయిస్ టుడే): తెలంగాణలోని కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ దేశంలోనే నెక్ట్స్ జనరేషన్ ఇంటర్‌సిటీ రైళ్ల తయారీకి కీలక కేంద్రంగా అవతరించనుంది. రూ.521 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు పనులు ఇప్పటికే 95 శాతం పూర్తయ్యాయి. ఈ ఏడాది చివరి నాటికి ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశముందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. గంటకు లి130 కిలోమీటర్ల వేగంతోలి ప్రయాణించే అత్యాధునిక ఇంటర్‌సిటీ రైళ్లను ఇక్కడ తయారు చేయనున్నారు. ప్రధానంగా లి300 కిలోమీటర్ల పరిధిలోని నగరాల మధ్యలి వేగవంతమైన ప్రయాణ సేవల కోసం వీటిని వినియోగించనున్నారు. వచ్చే ఐదేళ్లలో లి200 ఇంటర్‌సిటీ రైల్‌సెట్లనులి తయారు చేయడమే భారతీయ రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. కాజీపేట ప్లాంట్‌లో వందే భారత్ కోచ్‌లతో పాటు ఇతర ఆధునిక ప్రయాణికుల రైళ్ల తయారీకి అనుకూలంగా ఫ్లెక్సిబుల్ డిజైన్‌ను రూపొందించారు. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ICF) ఈ కోచ్‌ల తయారీకి సంబంధించి త్వరలో అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించనుంది.

### అత్యాధునిక సదుపాయాలతో రైళ్లు

ఈ నూతన ఇంటర్‌సిటీ రైళ్లలో మొత్తం 20 కోచ్‌లు ఉంటాయి. ఆటోమేటిక్ ప్లగ్ డోర్లు, మెరుగైన వెంటిలేషన్ వ్యవస్థ, ప్రమాదాల సమయంలో భద్రతను పెంచే క్రాష్‌వర్తీ కోచ్ డిజైన్, ప్రతి కోచ్‌కు రెండు వైపులా బయో టాయిలెట్లు వంటి ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారవేత్తల రోజువారీ ప్రయాణ అవసరాలకు అనుగుణంగా తక్కువ ఖర్చుతో కూడిన షటిల్ సర్వీసులుగా ఈ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి.




### 3 వేల మందికి ఉపాధి

ఈ భారీ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లిసుమారు 3 వేల మందికి ఉపాధి అవకాశాలులి లభించనున్నాయి. ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత కాజీపేట దేశంలోనే ప్రముఖ రైల్వే రోలింగ్ స్టాక్ తయారీ కేంద్రాల్లో ఒకటిగా ఎదగనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో వింత వాతావరణం.. 5 జిల్లాలకు ఉక్కపోత హెచ్చరిక!




హైదరాబాద్: తెలంగాణలో రుతుపవనాలు బలహీనపడటంతో వర్షాకాలంలోనూ పొడి వాతావరణం కొనసాగుతోంది. రాష్ట్రంలో వర్షపాతం లోటు ఆందోళన కలిగిస్తుండగా, మరోవైపు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, రేపు (జులై 16) ఐదు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోతతో కూడిన వాతావరణం ఉంటుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. బుధవారం విడుదల చేసిన బులెటిన్ ప్రకారం.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో గురువారం తీవ్రమైన ఉక్కపోత ప్రభావం చూపే అవకాశం ఉంది. వీటితో పాటు రాష్ట్రంలోని 28 జిల్లాల్లో బలమైన ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని, గరిష్ఠ ఉష్ణోగ్రత 36 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా జులై 22 వరకు పొడి వాతావరణమే కొనసాగుతుందని, తేలికపాటి జల్లులు మినహా భారీ వర్షాలకు అవకాశం లేదని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్క హన్మకొండ జిల్లాలోనే ఈ జులై నెలలో ఇప్పటివరకు 65 శాతం వర్షపాతం లోటు నమోదైంది. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండగా, ఇటీవల నల్గొండలో 38.9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఉన్నప్పటికీ, రుతుపవన ద్రోణి రాష్ట్రంలో వర్షాలకు అనుకూలంగా లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రానున్న మూడు రోజుల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది.

# తెలంగాణలో 'ఎస్ఐఆర్' గడువు పొడిగింపు

### తెలంగాణ, కర్ణాటక సహా నాలుగు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగింపు

### ఇంటింటి సర్వే కోసం బూత్ లెవల్ అధికారులకు అదనపు సమయం

### తెలంగాణలో ఆగస్టు 10న ముసాయిదా, అక్టోబర్ 12న తుది జాబితా

తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. ఎన్యుమరేటర్లు వచ్చే నెల 3వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని స్పష్టం చేసింది. తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాల్లో జూన్ 25న ప్రారంభమైన ఇంటింటి సర్వే గడువును ఆగస్టు 3 వరకు పొడిగించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా ఇదే తేదీలోగా పూర్తి చేయనున్నారు. తెలంగాణలో ఆగస్టు 10న, పంజాబ్‌లో ఆగస్టు 13న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు తెలంగాణలో సెప్టెంబర్ 9 వరకు, పంజాబ్‌లో సెప్టెంబర్ 12 వరకు అవకాశం కల్పించారు. అనంతరం, అక్టోబర్ 12న రెండు రాష్ట్రాల్లోనూ తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల్లో జూన్ 30న ప్రారంభమైన ఇంటింటి సర్వే గడువును ఆగస్టు 8 వరకు పొడిగించారు. ఆగస్టు 17న ముసాయిదా జాబితాను విడుదల చేసి, సెప్టెంబర్ 16 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితాను వెల్లడిస్తారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) చేపట్టే ఇంటింటి సర్వేలో భాగంగా నకిలీ ఓట్లు తొలగింపు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి సవరణలు చేపడతారు. సవరించిన గడువులను కచ్చితంగా పాటించాలని ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

## హుస్సేన్ సాగర్ సమీపంలో భారీ ప్రాజెక్టు.. ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు హైకోర్టులో ఊరట

తెలంగాణలోని మౌలిక సదుపాయాల రంగంలో కీలకమైన ఓ ప్రాజెక్టుకు సంబంధించి ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ హుస్సేన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలోని నిర్మాణాలకు సంబంధించి ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సదరు నిర్మాణ సంస్థపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశించింది. సోమాజిగూడ నెక్లెస్ రోడ్డు సమీపంలో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ ఒక భారీ బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని చేపట్టింది. అయితే, ఈ నిర్మాణం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందంటూ జీహెచ్ఎంసీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ సదరు సంస్థ హైకోర్టును ఆశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సదరు నిర్మాణ ప్రాజెక్టు విషయంలో యథాతథస్థితిని కొనసాగించాలని స్పష్టం చేసింది. భవన నిర్మాణంపై ఎటువంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది. అలాగే, ఈ వ్యవహారానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాదికి ధర్మాసనం సూచించింది. జీహెచ్ఎంసీ చట్టం సెక్షన్ 450 కింద ప్రాజెక్టుకు మంజూరు చేసిన భవన నిర్మాణ అనుమతులను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలంటూ జూలై 7న జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ చేపట్టిన ధర్మాసనం సదరు సంస్థకు అనుకూలంగా తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది.

# జమ్మూలో బీజేపీ వర్సెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్

శ్రీనగర్ జూలై 15 ( వాయిస్ టుడే) : జమ్మూ కాశ్మీర్ లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. బీజేపీ తన పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, తన ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తున్నాయని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన ప్రకటన చేశారు. "ఆపరేషన్ లోటస్" పేరుతో తమ ప్రభుత్వాన్ని అస్థిరపచాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీకి చెందిన ఓ కీలక నేత, సుప్రీంకోర్టు న్యాయవాది మా పార్టీ ఎమ్మెల్యేను రహస్యంగా కలిశారు. పార్టీ మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల నగదు, మంత్రి పదవి ఇస్తామని, జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా కల్పిస్తామని ఆశ చూపారు. కానీ మా ఎమ్మెల్యేల విశ్వాసాన్ని, నిబద్ధతను వారు కొనలేకపోయారు. రూ.100 కోట్లు ఇచ్చినా నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు అమ్ముడుపోరు. బలహీనులుగా భావించి వెనుక ద్వారం గుండా అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తోంది" అని తీవ్రంగా విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ తమపై లేనిపోని అభాండాలు మోపుతున్నారని బీజేపీ మండిపడింది. రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ సీఎం ఒమర్ కి బీజేపీ లీగల్ నోటీసులు కూడా పంపింది. ఒమర్ అబ్దుల్లా ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. తమపై చేసిన ఆరోపణలకు వెంటనే ఆధారాలు చూపాలని, లేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ తరఫున ఒమర్ అబ్దుల్లాకు అధికారిక లీగల్ నోటీసు పంపారు. ఆరోపణలను నిరూపించలేకపోతే లేదా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు.

# నేపాల్‌లో జెన్ జీ రచ్చ

కఠిన నిర్ణయాలపై రోడ్లపైకి వచ్చి పోరాడుతుండటం గమనార్హం. ఈ తాజా సంక్షోభానికి కాఠ్‌మాండూ పాస్‌పోర్ట్ కార్యాలయం వద్ద జరిగిన గణేష్ నేపాలీ అనే యువకుడి ఆత్మహత్యే ప్రధాన కారణమైంది. దుబాయ్ వెళ్లాలనే కలలతో ప్రభుత్వ ఉద్యోగానికి సిద్ధమవుతున్న ఆ రైడ్-షేరింగ్ కార్మికుడి బైక్ ను పోలీసులు లాక్ చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురై పెట్రోల్ పోసుకుని ఆత్మబలిదానం చేసుకున్నాడు. వారం రోజుల ముందే పోలీసులు అతని బైక్‌ను సీజ్ చేసి 1,000 జరిమానా విధించినట్లు తెలుస్తోంది. దీనికి తోడు, ఎలాంటి ప్రత్యామ్నాయ పునరావాసం చూపించకుండా దాదాపు 2,600 మంది భూమిలేని పేద కుటుంబాలను నిర్వాసితులను చేయడం, వరదల్లో స్వచ్ఛందంగా సేవలు అందించిన యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో జనం ఆగ్రహం కట్టలు తెంచుకుంది. కాఠ్‌మాండూ మేయర్‌గా ఉన్నప్పుడు అక్రమ కట్టడాల కూల్చివేతలతో పాపులారిటీ తెచ్చుకున్న ఆయన, అదే బుల్డోజర్ తరహా క్లీనప్ పాలనను జాతీయ స్థాయిలో రుద్దాలని చూస్తూ పేదల పొట్టకొడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పెద్దల అవినీతిని అంతమొందించి, ఉద్యోగాలు కల్పిస్తారనే నమ్మకంతో యువత ఓటేస్తే.. ప్రభుత్వం మాత్రం కఠినమైన ట్రాఫిక్ నిబంధనలు, భారీ జరిమానాలతో చిరు వ్యాపారులు, వలస కార్మికులను వేధిస్తోందనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఒకే తప్పుకు మున్సిపల్ పోలీసులు 1,000, ట్రాఫిక్ పోలీసులు 500 చొప్పున వేర్వేరు చట్టాల కింద జరిమానాలు వసూలు చేస్తుండటం ఇక్కడి వ్యవస్థాగత గందరగోళానికి అద్దం పడుతోంది. ఈ మొత్తం వ్యవహారంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంస్కృతిని నిర్మించింది స్వయంగా మాజీ మేయర్ అయిన ప్రధాని బాలెన్ షాయే. సంక్షోభం ఇంతలా ముదురుతున్నా ప్రధాని మౌనం వహించడం, కేవలం సోషల్ మీడియా ఇమేజ్‌తోనే దేశాన్ని నడపలేరని విమర్శకులు విమర్శిస్తున్నారు. రోజుకు 1,500 మంది ఉపాధి కోసం దేశం విడిచిపోతున్న నేపాల్ దయనీయ స్థితికి గణేష్ నేపాలీ ఉదంతం ఒక ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. అయితే పదవి చేపట్టి కొద్ది నెలలు కాక ముందే అద్భుతాలు చేసేయాలని అనుకోవడం కష్టమని జెన్ జీ భావించడం లేదు. అక్కడే సమస్య వస్తోంది.

# సగం మంది టీచర్లే టెట్ పాస్

పేపర్-1 పరీక్షలో 65.29 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో 36,129 మంది పరీక్ష రాయగా 23,590 మంది పాస్ అయ్యారు. అయితే స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కోసం నిర్వహించిన పేపర్-2లో ఫలితాలు చాలా ఘోరంగా ఉన్నాయి. పేపర్-2లో మొత్తం 78,899 మంది పరీక్ష రాస్తే కేవలం 26,954 మంది మాత్రమే అర్హత సాధించారు. ఇందులో మ్యాథ్స్ అండ్ సైన్స్ విభాగంలో 40.76 శాతం (17,987 మంది) ఉత్తీర్ణత సాధించగా.. సోషల్ స్టడీస్ విభాగంలో అత్యల్పంగా 25.79 శాతం (8,967 మంది) మంది మాత్రమే క్వాలిఫై కావడం గమనార్హం. మరోవైపు ప్రస్తుతం విధుల్లో ఉంటూ ఈ పరీక్ష రాసిన ఇన్-సర్వీస్ ప్రభుత్వ ఉపాధ్యాయుల ఫలితాలు మరింత ఆందోళనకరంగా ఉన్నాయి. మొత్తం 23,623 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పరీక్షకు హాజరుకాగా.. కేవలం 8,809 మంది (37.29%) మాత్రమే క్వాలిఫై అయ్యారు. ఏకంగా 14,814 మంది ఉపాధ్యాయులు ఫెయిల్ కావడం విద్యాశాఖ వర్గాలను విస్మయానికి గురిచేసింది. గతేడాది ప్రభుత్వ టీచర్ల పాస్ పర్సంటేజ్ 50 శాతంగా ఉండగా.. ఈసారి అది 37.29 శాతానికి పడిపోయింది. ఇన్-సర్వీస్ టీచర్లలో పేపర్-1లో 52.57 శాతం, పేపర్-2 మ్యాథ్స్ అండ్ సైన్స్‌లో 38.27 శాతం, సోషల్‌లో అత్యంత దారుణంగా 24.05 శాతం మంది మాత్రమే పాస్ అయ్యారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం.. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు 2028 ఆగస్టు నాటికి ఖచ్చితంగా టెట్ పరీక్ష పాస్ కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ డెడ్‌లైన్‌లోగా టెట్ క్వాలిఫై కాకపోతే వారు తమ ప్రభుత్వ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుంది. అయితే తాజా పరీక్షలో 14 వేల మందికి పైగా టీచర్లు ఫెయిల్ కావడంతో వారి ఉద్యోగ భద్రతపై తీవ్రమైన ఆందోళన నెలకొంది.

# కాంగ్రెస్‌కు అంతర్గత విభేదాల సెగ.. రేణుక, విజయశాంతి వ్యాఖ్యలు రాజకీయ చర్చకు దారి

హైదరాబాద్, జూలై 15 (వాయిస్ టుడే): తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అధికారంలో ఉన్నప్పటికీ పార్టీ నేతల నుంచే ప్రభుత్వ పనితీరు, పార్టీ వ్యవహారాలపై విమర్శలు రావడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది. తాజాగా రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ విజయశాంతి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని అంతర్గత పరిస్థితులపై దృష్టి సారించాయి. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ అధిష్ఠాన ప్రతినిధి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అనంతరం రేణుకా చౌదరి మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ మళ్లీ బలపడుతున్నాయని, కాంగ్రెస్ నాయకత్వం పరిస్థితిని గమనించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ నేతల్లో అసంతృప్తి ఉందని, ఆ అంశాలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. మరోవైపు ఎమ్మెల్సీ విజయశాంతి, షాబాద్‌లో జరిగిన సామూహిక హత్యల ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించారు. పోక్సో కేసులో నిందితుడు బెయిల్‌పై విడుదల కావడంలో పోలీసుల పాత్రపై సమగ్ర విచారణ జరగాలని ఆమె కోరారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం, పోలీస్ శాఖ మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఇద్దరు నేతల వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో సమన్వయ లోపం, అంతర్గత అసంతృప్తిపై రాజకీయ చర్చకు దారితీశాయి. అయితే, ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ అధికారికంగా స్పందించాల్సి ఉంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, అధికార పార్టీలో ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలు ప్రతిపక్షాలకు రాజకీయ అవకాశాలను కల్పించే అవకాశం ఉంది. అయితే పార్టీలోని విభేదాలను అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందనేదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పిఏసిఎస్ పాలక మండళ్ల నియామకాలపై కాంగ్రెస్ సమావేశం




నాగారం, జూలై 15:-(వాయిస్ టుడే): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని కిష్టాపూర్ డివిజన్, అత్వెల్లిలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సహకార బ్యాంకుల పాలక మండళ్ల ఏర్పాటుకు సంబంధించి ముఖ్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార బ్యాంకులకు చైర్మన్‌లు, డైరెక్టర్లను నామినేటెడ్ విధానంలో నియమిస్తూ పాలక మండళ్లను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని సహకార బ్యాంకులకు పాలక మండళ్ల ఏర్పాటు ప్రక్రియపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పాలక మండళ్లలో చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులను ఆశిస్తున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు, పేర్లను స్వీకరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

ఈ సమావేశానికి పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ శ్రీ చింతకుంట్ల విజయరమణరావు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మెన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి, జిల్లా ఓబీసీ ఛైర్మెన్ రవి ముదిరాజ్, ూూ ఆర్టీఏ మెంబెర్ జైపాల్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యాక్షులు వేముల మహేష్ గౌడ్, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీష రెడ్డి, బాలు రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి సత్యనారాయణ, డిసిసి ప్రధాన కార్యదర్శి బీపీటీ రాజు, కిష్టాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చాపరాజు, గుండ్ల పోచంపల్లి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ఎల్లంపేట మున్సిపాలిటీ అధ్యక్షుడు విగ్నేశ్వర రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం డివిజన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ నాయకులు, సహకార సంఘాల ప్రతినిధులు, పదవులు ఆశిస్తున్న అభ్యర్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కబ్జా అవుతున్న ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ జులై 15(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మండలం పరిధిలోని జగద్గిరిగుట్ట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన సర్వే నెంబర్ 348 బై వన్ లోని భూమిని స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా గాజులరామారంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ భూములు ఆర్టీసీ కోసం, పోలీస్ అకాడమీ కోసం కేటాయించామని చెబుతున్నప్పటికీ కబ్జాదారులు లక్షలాది రూపాయలకు పేద ప్రజలకు అమ్మడం వల్ల ప్రజలు మోసపోతున్నారని వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకొని పేద ప్రజలు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. పేట్ బషీర్బాగ్ సర్వే నెంబర్ 5 లో జరుగుతున్నటువంటి ఆక్రమణలపై కూడా స్పందించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు గుడిసెలు వేసి పంచితే ప్రభుత్వము ప్రభుత్వ అధికారులు కూల్చివేసి లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నటువంటి పంచదారులను మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు మోసపోతున్నారని రానున్న రోజుల్లో ఇండ్లు లేనటువంటి ఇండ్ల స్థలాలు లేనటువంటి ప్రజలను సమీకరించి రాష్ట్ర పార్టీ నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ నెలలో భూ పోరాటం నిర్వహిస్తామని మండల రెవెన్యూ అధికారి బైరెడ్డి రాజేష్ కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్,కార్యవర్గ సభ్యులు నర్సింహా రెడ్డి, కనకయ్య, కృష్ణ,కార్తీక్ లు పాల్గొన్నారు.



## దుండిగల్‌లో ఓటరు సవరణ ప్రక్రియను పరిశీలించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 15(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ డివిజన్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ఓటరు సవరణ ప్రక్రియ) కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు సవరణ ప్రక్రియలో పాల్గొని, బూత్ స్థాయిలో జరుగుతున్న కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటరు సవరణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలకు సంబంధించి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజల సమస్యలు, అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, 296 దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ రావు గౌడ్, బొట్ల విజయకుమార్, మహేందర్ యాదవ్, కావలి శశి కుమార్, పీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, ఆకుల ప్రేమ్ కుమార్, బాబు, చిన్న ముత్యం రెడ్డి, మధు, జక్కుల కృష్ణ, సిరిగల బాబు, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

### పార్టీ బలోపేతంపై డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ పిలుపు



నాగారం, జూలై 15:-(వాయిస్ టుడే): మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పోచారం డివిజన్ నారాపల్లిలో పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే రాజేష్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే సర్ కార్యక్రమం అత్యంత కీలకమైందని పేర్కొంటూ, పార్టీ బిఎల్ఎలు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, ఎలాంటి అర్హత కలిగిన ఓటరు పేరు తొలగి పోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కుషాయిగూడ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం కావాలి

### మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఎంఎంసి, పోలీస్ అధికారులతో కలిసి పనుల పర్యవేక్షించారు

నాగారం, జూలై 15:-(వాయిస్ టుడే)బీ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ తాను స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలిగా ఉన్నప్పుడు రూ. 3 కోట్ల 75 లక్షలతో ఈ స్టార్మ్ వాటర్ డ్రైన్ పనులు సాంక్షన్ అయ్యాయని తెలిపారు. కుషాయిగూడలో వర్షపు నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే ఈ పనులు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న బోనాల పండుగ దృష్ట్యా కుషాయిగూడ పోచమ్మ ఆలయం పక్కనుండే ఈ పనులు జరుగుతున్నందున, బోనాల సమయంలో భక్తులకు, ముఖ్యంగా మహిళలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని బొంతు శ్రీదేవి యాదవ్ అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యత, వేగం పై అధికారులతో చర్చించి, సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. పండుగ సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే తమ ప్రథమ ప్రాధాన్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సీఐ మల్లేష్, ఎస్ ఐ మధు, ఏఈ స్రవంతి, డివిజన్ కాంగ్రెస్ నాయకులు కుషాయిగూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాచారంలో బీజేపీ BLA-1 పోతగాని గోపాల్ ఆధ్వర్యంలో SIR హెల్ప్ డెస్క్

నాచారం (వాయిస్ టుడే): కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంలో భాగంగా నాచారం డివిజన్ పరిధిలో ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ BLA-1 పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం SIR హెల్ప్ డెస్క్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల నింపడంపై అవగాహన కల్పించి, ఫారాలు పూరించడంలో ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పూర్తి చేసిన ఫారాలను సంబంధిత దీూలకు అందజేశారు. ఈ హెల్ప్ డెస్క్ ద్వారా పలువురు ఓటర్లు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకునే అవకాశం పొందారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు పోతగాని గోపాల్ గౌడ్, రాగిరి మోహన్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, మంజులవాణి, BLA-2లు క్రాంతికుమార్, వెంకట్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, అలాగే ప్రతాప్ రెడ్డి, సంపత్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా ప్రారంభం అయిన వారాహి ప్రసన్న ఆషాఢ నవరాత్రి ఉత్సవాలు



నాగారం, జూలై 15:-(వాయిస్ టుడే): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా నాగారం డివిజన్ లోకేశ్వర కాలనీలోని మహా వారాహి ప్రసన్న వెంకటేశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ మహా వారాహి ఆషాఢ గుప్త నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చారు.

## మిథిలా నగర్‌లో రూ.40 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం



కుత్బుల్లాపూర్ జులై 15(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మిథిలా నగర్‌లో ఎంతోకాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ల అభివృద్ధి పనులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని పనులను ప్రారంభించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం (సీఎంసీ) నిధుల నుంచి రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనుల్లో రోడ్ నెం.8 (వాటర్ ట్యాంక్ ఎదురుగా) మరియు రోడ్ నెం.14 (నారాయణ స్కూల్ ఎదురుగా) రోడ్ల అభివృద్ధి చేపట్టనున్నారు. ఈ నిధులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక కృషి ఫలితంగా మంజూరైనట్లు స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం అధ్యక్షులు సిద్ధనొళ్ల సంజీవ్ రెడ్డి, బహదురుపల్లి అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, మిథిలా నగర్ కల్చరల్ అసోసియేషన్ ( ఎంసీఏ ) సభ్యులు కృష్ణా రెడ్డి, ప్రవీణ్ జడ్డూ, జనార్ధన్ రెడ్డి, శివాజీ, భీమేష్, ధనుంజయ్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్, అలాగే విజయ్ రెడ్డి, బజ్జీ, నాగరాజు, సురేష్, సాత్విక్, విజయ్, వాలి, దిలీప్, తిరుమల, రాజశేఖర్, వెంకటేశ్వర్లు రెడ్డి, సందీప్, సతీష్, గోనా రెడ్డి, సంతోష్, సుబ్బు, సురేంద్ర, వెంకట్ రావు తదితరులు, ఆర్.కె. టౌన్‌షిప్, మిథిలా నగర్ మరియు శిల్పా లేఅవుట్ నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎంర్ఫ్ సహాయ నిధి ద్వారా లబ్ధిదారునికి రూ.75 వేల ఎల్ఓసి చెక్కు పంపిణీ

కుత్బుల్లాపూర్ జులై 15(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) ద్వారా మంజూరైన రూ.75,000/- విలువైన ఎల్ఓసి చెక్కును 126వ డివిజన్ మక్దూం నగర్ నివాసి సాయిదా ఆరియానా సయ్యద్ అసదుల్లా మాజీ కార్పొరేటర్ కోలుకుల జగన్ మరియు బి.ఆర్.ఎస్. నాయకులు లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎంర్ఫ్ సహాయ నిధి ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య చికిత్సలతో పాటు ఇతర క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు ఈ పథకం గొప్ప భరోసానిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 126వ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వేణు యాదవ్, మహమ్మద్ అజమ్, మెట్ల శ్రీను, నాని, దినేష్ సింగ్, అభిషేక్ తదితర బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## గాజులరామారం డివిజన్ పరిధిలోని చంద్రగిరి నగర్‌లో ఎస్ఐఆర్ ఓటరు మ్యాపింగ్ కార్యక్రమం

### పర్యవేక్షించిన డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 15(వాయిస్ టుడే): ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ చంద్రగిరి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు రషీద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఓటర్లతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం ఉద్దేశ్యం, ఓటరు వివరాల మ్యాపింగ్ ప్రాముఖ్యత, ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రజలు ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. అలాగే, ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎస్ఐఆర్ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ఓలు), కాంగ్రెస్ పార్టీ మైనార్టీనాయకులు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్,రాజేందర్ పటేల్, ఖదీర్, నవాబ్ , సుఖ్ దేవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, సతీష్, తదితరులతోపాటు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాయిస్
VOICE OF PRAJALU
హైదరాబాద్
గురువారం 16 జులై 2026



## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**నీలం మధు ముదిరాజ్..**

**లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన నీలం**

పటాన్ చెరు (వాయిస్ టుడే): ఆపత్కాలంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక సంజీవనిలా మారిందని, నిరుపేదల ఆరోగ్య భద్రతకు ఈ నిధి ఎంతో భరోసానిస్తోందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన అమీన్ పూర్ డివిజన్ అనసుజ(60,000/–), గుమ్మడిదల సీహెచ్ శ్రీనివాస్(47,500/–), ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ సంగన్నగారి మహేష్(60,000/–) చొప్పున లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎన్ ఎం ఆర్ క్యాంప్ కార్యాలయంలో స్వయంగా అందజేశారు.

ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని కొనియాడారు. సమయానికి వైద్యం అందక, అప్పుల పాలవుతున్న ఎన్నో కుటుంబాలను ప్రభుత్వం ఈ నిధి ద్వారా ఆదుకుంటోందని, నిరుపేదలు అనారోగ్యం బారిన పడినప్పుడు అధైర్యపడకుండా ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనేదే తమ సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా నిధులు మంజూరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## వార్షిక తనిఖీలలో భాగంగా పటాన్‌చెర్వు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**డీఎస్పీ కార్యాలయ రికార్డుల పరిశీలన, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచన.**

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్ చెరు సబ్–డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్. అనంతరం డీఎస్పీ తో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ కార్యాలయ రికార్డులను, దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసులను పరిశీలిస్తూ వివిధ విభాగాల పనితీరును సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో కేసులు, అత్యాచార కేసులు, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి కేసులో చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని డిఎస్పీ కి సూచనలు చేశారు. పటాన్ చెర్వు సబ్ డివిజన్ హైదరాబాద్ పరివాహక ప్రాంతం కావడం వలన ఉపాది కూలీలు, ఉద్యోగుల రాకపోకల కారణంగా అధిక ట్రాఫిక్ సమస్య ఉంటుందని, ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉండటంతో వలస కార్మికులు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశాలు కూడా అధికంగా ఉంటాయని అన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం, ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (క్రైమ్ ప్రోన్ ఏరియాలు) బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, పగలు–రాత్రి బీట్ విధుల్లో నిఘా పెంచెలా సబ్ డివిజన్ పరిదిలో ఎస్ హెచ్ ఓ లకు సూచనలు చేయాలని డిఎస్పీ కి సూచించారు. నేరాల అదుపునకు సబ్ డివిజన్ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ, అనుమానిత వ్యక్తులు, అనుమానాస్పద వాహనాలను గుర్తించి అవసరమైతే అదుపులోకి తీసుకోవాలని సూచించారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలపై వివిధ గ్రామాలలో అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. నేరాల నివారణలో, జరిగిన నేరాలను ఛేదించడంలో కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, ఆయా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ తనిఖీలు నిర్వహించాలని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ఎస్‌హెచ్‌ఓలకు తగిన సూచనలు చేయాలని ఆదేశించారు. తనిఖీలకు సంబంధించిన విజిటింగ్ కాపీలను జిల్లా పోలీసు కార్యాలయానికి సకాలంలో పంపించాలని సూచించారు. ప్రతి రికార్డు సీసీటీఎన్ఎస్‌లో నమోదు అయ్యేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. డీఎస్పీ కార్యాలయ సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీలలో పటాన్ చెర్వు డీఎస్పీ ప్రభాకర్, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## ప్రతిభ నగర్‌లో ఎస్ఐఆర్ ఫారాలపై అవగాహన కల్పించిన మంత్రి కొండా సురేఖ

జూబ్లీహిల్స్ 15జులై (వాయిస్ టుడే ): రహేమత్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రతిభ నగర్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో కలిసి ఎస్ఐఆర్ ఫారాన్ని ఎలా నింపాలో వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని, ఎస్ఐఆర్ ఫారాలను సరైన వివరాలతో నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా వంటి వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేసుకోవాలని, ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా హెల్ప్ డెస్క్‌లను సంప్రదించాలని తెలిపారు.

# జూలై 18న ఛలో యువ సంగ్రామ సదస్సు

**పటాన్చెరు నియోజకవర్గం నుండి ర 5 వేల మంది హాజరు..**

**మోసాలకు చిరునామా కాంగ్రెస్..**

**నిరుద్యోగ డిక్లరేషన్ అమలులో ఘోర వైఫల్యం..**

**నిరుద్యోగులు నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం..**

**ఎస్ ఐ ఆర్ అంశంలో అప్రమత్తంగా ఉండండి..**

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు (వాయిస్ టుడే): ఎన్నికల ముందు యువజన ప్రకటనలో (నిరుద్యోగ డిక్లరేషన్) నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానునట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామంటూ నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న.. నేటికి యువజన సంక్షేమంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువతను, రైతులను, మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని పేర్కొంటూ, ఈ యువజన సమావేశం ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతుందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, నియామకాలలో జాప్యం చేయడం ద్వారా ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు.

పటాన్చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, డివిజన్లు, గ్రామాల నుండి ఐదు వేల మంది యువత సదస్సుకు హాజరు కాబోతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**సర్ పై అప్రమత్తంగా ఉండండి..**

**ప్రజలకు మరింతగా అవగాహన కల్పించండి..**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అంశంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు నింపని అర్హులైన ప్రతి ఓటర్ని కలిసి.. దరఖాస్తులు నింపేలా చైతన్యం తీసుకుని రావాలని కోరారు. ఎస్ ఐ ఆర్ అంశంలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు అభివృద్ధికి ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు - కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

నాగారం, జూలై 15:–(వాయిస్ టుడే): మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ డివిజన్ పరిధిలోని జి ఎన్ ఆర్ కన్వెన్షన్ హల్ లో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు విజయరామారావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కృషి చేయాలని తెలియజేసారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ 297 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు)ముదిరాజ్, 298 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్శాల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు చీర్ల రమేష్ కురుమ, జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్, వీరమల్ల శ్రావణ్ కుమార్ గుప్తా, బత్తుల మధుకర్ యాదవ్, నారెడ్డి రవీందర్ రెడ్డి, సాటే నరేందర్ వంజరి, మేడ్చల్ సొసైటీ డైరెక్టర్ వెంకట్ రాంరెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఉదండపురం సత్యనారాయణ, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనకాల శివ కుమార్ (బిపిటిరాజు), నడికొప్పు రంజిత్ ముదిరాజ్, గోమారం బాల్ రెడ్డి, రామన్నగారి రాఘవేందర్ గౌడ్, బొక్క రఘుపతి రెడ్డి, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, మేకల రాజశేఖర్ రెడ్డి (బబ్లూ), చంద్రయ్య గౌడ్, నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, పెగుడ శ్యాంరావ్, హనుమంత్ రెడ్డి, మహిళా నాయకురాలు ప్రేమలత, మల్లీశ్వరి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఇండస్ట్రియల్ ఫార్మసీ

### ఎం.ఫార్మ్. కోర్సు 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం

పటాన్ చెరు (వాయిస్ టుడే): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ ఫార్మసీ 2026–27 విద్యా సంవత్సరం నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్. కోర్సును ప్రారంభించడానికి భారత ఫార్మసీ కౌన్సిల్ (పీసీఐ) ఆమోదించింది. దీనితో పోస్టు గ్రాడ్యుయేట్ విద్య మరింత బలోపేతం కావడంతో పాటు, ఫార్మసీ వృత్తి నిపుణులు కావాలనుకునే వారికి అవకాశాలు కూడా విస్తరిస్తున్నాయని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ చేర్పుతో, స్కూల్ ఆఫ్ ఫార్మసీ నాలుగేళ్ల బి.ఫార్మ్ కోర్సుతో పాటు ఇండస్ట్రియల్ ఫార్మసీ, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మాస్యూటిక్స్ అనే మూడు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను అందిస్తోందని తెలియజేశారు. ఈ కొత్త కోర్సు, ఫార్మాస్యూటికల్ తయారీ, నాణ్యత హామీ, నియంత్రణ వ్యవహారాలు, పారిశ్రామిక పరిశోధన రంగాలలో విద్యార్థులకు ఉన్నత పరిజ్ఞానం, పరిశ్రమ–ఆధారిత నైపుణ్యాలను అందించేలా రూపొందించామన్నారు.

స్కూల్ ఆఫ్ ఫార్మసీ నాణ్యమైన విద్య, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా తన విద్యాపరమైన ఖ్యాతిని నిరంతరం బలోపేతం చేసుకుంటోందని తెలిపారు. తన విద్యాపరమైన స్థాయిని మరింత పటిష్టం చేస్తూ, ఈ స్కూల్ ఎన్ఐఆర్ఎఫ్ 2025 ర్యాంకింగ్స్ లో ఫార్మసీ విభాగంలో 33వ ర్యాంకును పొందిందన్నారు. ఫార్మసీ ప్రిన్సిపాల్ గా తన నేతృత్వంలో, ఈ స్కూల్ అనేక ముఖ్యమైన మైలురాళ్లను సాధించినట్టు ప్రొఫెసర్ శివకుమార్ తెలియజేశారు. అధ్యాపక బృందం పరిశోధన, ఆవిష్కరణ, ఫార్మసీ విద్యలో వారి నైపుణ్యానికి గాను ప్రతిష్టాత్మక అవార్డులు, పేటెంట్లు, జాతీయ, అంతర్జాతీయ గుర్తింపులను కూడా అందుకున్నట్టు ఆయన వివరించారు. ఫార్మసీ స్కూల్ ఔషధ ఆవిష్కరణ, న్యూరోడీజెనరేటివ్, క్యాన్సర్ చికిత్సలు, అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు, నానోథెరనోస్టిక్స్, త్రీడీ ప్రింటింగ్, సస్టెయిన్డ్–రిలీజ్ ఫార్ములేషన్స్ వంటి రంగాలలో గణనీయమైన కృషి చేసి, ఒక శక్తివంతమైన పరిశోధనా కేంద్రంగా కూడా ఆవిర్భవించిందన్నారు. అధిక ప్రభావం చూపే జర్నల్స్ లో ఈ స్కూల్ ప్రచురణల రికార్డు నిరంతరం పెరుగుతూ ఉండటం, అత్యాధునిక ఫార్మాస్యూటికల్ పరిశోధన, ప్రపంచ విద్యా నైపుణ్యం పట్ల తమ సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రొఫెసర్ శివకుమార్ వివరించారు. ఇండస్ట్రియల్ ఫార్మసీలో ఎం.ఫార్మ్ కోర్సను ప్రవేశపెట్టడం అనేది, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ యొక్క మారుతున్న అవసరాలను తీరుస్తూనే, పరిశోధన, ఆవిష్కరణ, ఆరోగ్య సంరక్షణకు దోహదపడే అత్యంత నైపుణ్యం గల ఫార్మసీ నిపుణులను తయారు చేయాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. మరిన్ని వివరాల కోసం https://www.gitam.edu/hyderabad/gitam-school-of-pharmacyని సందర్శించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# సమాచార భవన్ సాక్షిగా జర్నలిస్టుల గర్జన

**సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ మహాధర్నా..**

**రేవంత్ రెడ్డి సర్కారు చొరవ చూపాలి.**

**ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులపై తక్షణ నిర్ణయం తీసుకోవాలి**

**అక్రిడిటేషన్ల జారీలో 'అకాడమీ' వివక్షపై నిప్పులు**

**మసాబ్ ట్యాంక్ రోడ్లను ముంచెత్తిన జర్నలిస్టు లోకం**



నాచారం (వాయిస్ టుడే): రాష్ట్రంలో జర్నలిస్టుల దశాబ్దాల నిరీక్షణకు తెరదించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పోరుబాట పట్టింది. బుధవారం హైదరాబాద్‌లోని మసాబ్ ట్యాంక్ వద్ద ఉన్న సమాచార భవన్ (కమిషనరేట్) ఎదుట నిర్వహించిన 'మహాధర్నా' ఉవ్వెత్తున ఎగసింది. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన వందలాది మంది జర్నలిస్టులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గొంతెత్తారు. నినాదాలతో మసాబ్ ట్యాంక్ పరిసరాలు హోరెత్తాయి. ధర్నాను ఉద్దేశించి ఫెడరేషన్ రాష్ట్ర యాక్టింగ్ ప్రెసిడెంట్ పి. రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ప్రసంగిస్తూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా స్పందించి, పాత్రికేయుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని కోరారు. 'ఫ్యూచర్ సిటీ'లో ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, క్యాబినెట్ సబ్ కమిటీకి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీడియా అకాడమీ చైర్మన్ తీరుపై టీడబ్ల్యూజేఎఫ్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల జారీలో కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, అర్హులైన జర్నలిస్టులకు కార్డులు నిరాకరించడం దారుణమని ధ్వజమెత్తారు. యూనియన్ల పేరిట విభజన రాజకీయాలు చేయడం మానుకోవాలని, పారదర్శకత లేని అక్రిడిటేషన్ కమిటీలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నియంతృత్వ పోకడలకు తావులేదని హెచ్చరించారు.

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు నగదు రహిత ఆరోగ్య సదుపాయం కల్పించాలనీ, ఆర్టీసీ బస్సులతో పాటు మెట్రో రైలులోనూ ఉచిత ప్రయాణ పాసులు జారీ చేయాలనీ, నిలిపివేసిన రైల్వే రాయితీలను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్రానికి సీఎం లేఖ రాయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో డీజేఎఫ్‌టీ ప్రధాన కార్యదర్శి మస్తాన్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎల్గొయి ప్రభాకర్, తాటికొండ కృష్ణ, బి. రాజశేఖర్, కార్యదర్శులు గండ్ర నవీన్, ఇ. చంద్రశేఖర్, సలీమా, గుడిగ రఘు, మాణిక్ ప్రభు, నిరంజన్, వెంకటేష్, దామోదర్, హెచ్‌యూజే అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీశ్ తమ గళాన్ని వినిపించారు. ఖమ్మం అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, శ్రీనివాస రెడ్డి, ఎం జీవన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శేరిబాయి గణేష్, మేడ్చల్ ప్రతినిధులు మల్లేష్ గౌడ్, రవి నాయక్, హరి ప్రసాద్, సూర్యాపేట నుంచి ఐ. రాంబాబు, బి. రాంబాబు, నాగర్ కర్నూల్ ప్రతినిధులు వెంకటస్వామి, రాంచందర్, వనపర్తి అధ్యక్షుడు రాము, జ్ఞానేశ్వర్, జోగులాంబ గద్వాల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు జాన్, రంగముని, మహిళా ప్రతినిధులు శశికళ, విజయ, మణిమాల, రాణి, అలాగే నేతలు రేనయ్య, భాస్కర్, జేఎన్ జే నాయకులు అశోక్ రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జర్నలిస్టుల ఐక్యతను చాటారు.

# కులగణనలో ప్రతి కులానికి యూనిక్ కోడ్ అవసరం : గుజ్జ సత్యం

## కేంద్ర మంత్రి రాందాస్ అథవాలేకు వినతిపత్రం

హైదరాబాద్, జూలై 15: దేశవ్యాప్తంగా నిర్వహించనున్న కులగణనలో ప్రతి కులానికి ప్రత్యేకమైన యూనిక్ నేషనల్ కాస్ట్ కోడ్ (ఖఅఅనబవ చీఢఅశీఖఙ్రీ ఙురవ జశీంవ) కేటాయించి, అదే కోడ్ ఆధారంగా కులగణన చేపట్టాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలేను కోరినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బీసీ జేఏసీ) రాష్ట్ర కోఆర్డినేటర్ గుజ్జ సత్యం తెలిపారు. కేంద్ర మంత్రిని కలిసి సమగ్ర వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఒకే కులానికి వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లు, స్పెల్లింగ్‌లు, స్థానిక ఉచ్చారణలు ఉండడం వల్ల కులగణనలో తప్పిదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రతి కులానికి కేంద్ర ప్రభుత్వం ఒకే జాతీయ గుర్తింపు కోడ్ కేటాయిస్తే దేశవ్యాప్తంగా ఖచ్చితమైన జనాభా గణాంకాలు నమోదవుతాయని వివరించినట్లు చెప్పారు.

### శాస్త్రీయ కులగణనతోనే సామాజిక న్యాయం

కులగణన ద్వారా లభించే గణాంకాల ఆధారంగానే భవిష్యత్తులో రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు, నిధుల కేటాయింపులు, విధాన నిర్ణయాలు రూపొందనున్న నేపథ్యంలో, గణన ప్రక్రియ అత్యంత శాస్త్రీయంగా, పారదర్శకంగా ఉండాలని గుజ్జ సత్యం పేర్కొన్నారు. యూనిక్ కాస్ట్ కోడ్ అమలైతే డూప్లికేట్ నమోదు, స్పెల్లింగ్ పొరపాట్లు, ప్రాంతీయ పేర్ల వల్ల ఏర్పడే అయోమయం పూర్తిగా తొలగిపోతుందని అన్నారు.



### కేంద్ర పరిధిలోని సమస్యలపై వినతి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పూర్తి అమలు, బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (చీజదీజ) అధికారాల బలోపేతం, బీసీ విద్యార్థులకు మరిన్ని స్కాలర్‌షిప్‌లు, కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు వంటి అంశాలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

### సానుకూలంగా స్పందించిన అథవాలే

వినతిపత్రంలోని అంశాలను కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే శ్రద్ధగా విన్నారని, ముఖ్యంగా యూనిక్ నేషనల్ కాస్ట్ కోడ్ ప్రతిపాదనను సానుకూలంగా స్వీకరించారని గుజ్జ సత్యం తెలిపారు. సంబంధిత అంశాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

### బీసీలకు ఖచ్చితమైన గణాంకాలే అభివృద్ధికి పునాది

దేశంలో బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఖచ్చితమైన కులగణన అత్యంత అవసరమని గుజ్జ సత్యం పేర్కొన్నారు. జనాభా ఆధారిత సంక్షేమ విధానాలు సమర్థవంతంగా అమలుకావాలంటే, కులగణనలో శాస్త్రీయ విధానాలను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ వ్యవస్థాపకులు చామకూర రాజు, రాష్ట్ర ఇన్‌చార్జి కేవీ గౌడ్, బీసీ సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం, వెంకట్రామయ్య , బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ గంగపుత్ర  వివిధ బీసీ సంఘాల నాయకులు, బీసీ జేఏసీ ప్రతినిధులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ కమ్మ సంఘం కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జన్మదిన వేడుకలు

కూకట్ పల్లి : జులై 15(వాయిస్ టుడే): తెలంగాణ కమ్మ సంఘం కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఎం.డి. చున్నుపాషా ఆధ్వర్యంలో ఆంజనేయనగర్ చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ కి శాలువాతో ఘన సన్మానం చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనతో కేక్ కట్ చేయించి కార్యకర్తలు, అభిమానుల మధ్య ఆనందోత్సాహాల నడుమ వేడుకలను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బండి రమేష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సికింద్రాబాద్ కోర్టులో న్యాయవాదుల కోసం ఉచిత వైద్య శిబిరం 200 మందికి ఆరోగ్య పరీక్షలు




హైదరాబాద్: జులై 15(వాయిస్ టుడే): న్యాయవాదుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ సికింద్రాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొని సుమారు 200 మంది న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు రక్తపోటు (బీపీ), షుగర్, బరువు తనిఖీ, కంటి, దంత పరీక్షలు, గుండె, ఆర్థోపెడిక్, న్యూరో సంబంధిత వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఒకటవ అదనపు చీఫ్ జడ్జి సీహెచ్ చంద్రకిషోర్ మాట్లాడుతూ, వృత్తిపరమైన ఒత్తిడి, ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం వల్ల న్యాయవాదులు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, అందువల్ల ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సికింద్రాబాద్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. సుధాకర్ మాట్లాడుతూ, న్యాయవాదుల ఆరోగ్యం సమాజానికి ఎంతో కీలకమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బాబురావు, సంయుక్త కార్యదర్శి విక్రమ్ కుమార్, లైబ్రరీ కార్యదర్శి పుష్పలత, కోశాధికారి డి. గాయత్రితో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇస్తూ 'నిరుద్యోగ డిక్లరేషన్' ప్రకటించాలి

### జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్‌చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్  పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్  మాట్లాడుతూ, గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సరూర్‌నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇస్తూ 'నిరుద్యోగ డిక్లరేషన్' ప్రకటించారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, యువజన సంక్షేమానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఉద్యోగాల భర్తీకి అవసరమైన నియామక ప్రకటనలను సకాలంలో విడుదల చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగ



యువత, రైతులు, మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని పేర్కొంటూ, యువ సంగ్రామ సదస్సు ద్వారా ప్రభుత్వంపై ప్రజాస్వామ్యబద్ధమైన ఒత్తిడి పెరుగుతుందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడం, ఉద్యోగ నియామకాలలో జాప్యం చేయడం ద్వారా విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆశలను ప్రభుత్వం వమ్ము చేసిందని విమర్శించారు. యువత హక్కుల సాధనతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఈ నెల లిలిజూలై 18న హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'యువ సంగ్రామ సదస్సు' కు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి యువత, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరికి అవగాహన కల్పించి, దరఖాస్తుల ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయించేలా కృషి చేయాలని కోరారు. ఎస్ఐఆర్ అమలులో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కో–ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్, సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, వీూ= యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల సొసైటీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలి

### గుర్రాల వినోద్ కుమార్

**న్యాయవాదుల సొసైటీ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన 3 స్టార్ ఫైనాన్స్ కార్పొరేషన్ హనుమకొండ అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్**

హనుమకొండ, జూలై 15: యునైటెడ్ వరంగల్ అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ నూతన పాలకవర్గానికి 3 స్టార్ ఫైనాన్స్ కార్పొరేషన్ హనుమకొండ అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉప్పు కృష్ణారావు, ఉపాధ్యక్షుడు చెన్నూరి రమేష్, కార్యదర్శి కిరణ్ సింగ్, కోశాధికారి బి. కవితతో పాటు పాలకవర్గ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా 3 స్టార్ ఫైనాన్స్ కార్పొరేషన్ హనుమకొండ అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్ మాట్లాడుతూ.. నూతన కమిటీ న్యాయవాదుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకొని, సొసైటీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. న్యాయవాదుల సంక్షేమంతో పాటు సొసైటీని విజయపథంలో నడిపించాలని, నూతన పాలకవర్గం న్యాయవాదుల సంక్షేమం, సొసైటీ అభివృద్ధిలో విశిష్ట సేవలు అందించాలని గుర్రాల వినోద్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుభాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొని నూతన పాలకవర్గ సభ్యులను అభినందించారు.



## నేడు ప్రపంచ మిఠాయి సదస్సు ప్రారంభించనున్న సీఎం

హైదరాబాద్, జూలై 15: తెలంగాణలో పారిశ్రామిక రంగ అభివృద్ధికి భూతమిచ్చేలా అనేక సంస్కరణలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ స్వీట్స్ అండ్ నమ్కీన్ మనుఫ్యాక్చరర్స్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన గురువారం హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించనున్న ప్రపంచ మిఠాయి 19వ సదస్సు ప్రాంభోత్సవానికి హాజరుకావాలని కోరుతూ ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ ఫిరోజ్ నక్వి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం బుధవారం సీఎంను ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ప్రపంచంలోని అనేక ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని పేర్కొన్నారు. వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఎన్ఎం ప్రతినిధులు జస్మత్ పటేల్, రితీష్ జాగిర్దార్, అఫ్తాబ్ జైదీ, నీలేష్, విపుల్, ముఖేష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు చూడి బజార్‌లోని చారిత్రాత్మకమైన జగన్నాథ్ ద్వారా మఠంలో జగన్నాధుని భారీ రథయాత్ర

**భారతదేశంలోనే మొదటిసారిగా, రథయాత్ర పైన చెప్పన్ బోగ్, ఏర్పాటు**

**మధ్యాహ్నం 12 గంటలకు రథయాత్ర కొనసాగి, మూడు గంటలకు ముగుస్తుంది**

**సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు, జగన్నాథ్ స్వామి  భక్తులకు దర్శనం**



హైదరాబాద్, జూలై 15: బేగంబజార్ లోని, చుడి బజార్ వద్ద ఉన్న  349 ఏళ్ల చరిత్ర కలిగిన జగన్నాథ ద్వార మఠంలో ఈసారి రథయాత్ర అత్యంత వైభవంగా జరగనుంది. దేశంలోనే తొలిసారిగా  జగన్నాథుని రథంపైనే, 56 రకాల మిఠాయిలు,మూడు టన్నుల 'ఛప్పన్ భోగ్'ను సమర్పించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. పురాతన చెక్క రథం, ప్రత్యేక ఆధ్యాత్మిక సంప్రదాయాలు, భారీగా తరలిరానున్న భక్తులతో ఈ వేడుక విశేషంగా నిలవనుంది. ఈ చారిత్రాత్మక రథయాత్ర, సంబంధించి విషయాలను, జగన్నాథ్ ద్వారా మట్ కాకి అకాడ మహా మండలేశ్వర్ మఠాధిపతి, అమృత్ దాస్ కాకి, విజయ్ కుమార్ తోట్ల, లు, మాట్లాడుతూ ఈ జగన్నాథ ఆలయంలో 350 సంవత్సరాల క్రితం ఈ జగన్నాథుని ఆలయాన్ని నిర్మించారు, 1008 సాలగ్రామ భగవానుడు కూడా ఉన్నాడు మరియు ఈ జగనాథ దావర ఆలయంలో పంచముఖి ఆంజనేయ స్వామి, 4 ఆలయాలు ఉన్నాయి.

వీర్ హనుమాన్, శంకర్ భోలానాథ్.బాల హనుమాన్,కాలభైరవ స్వామి ఈ జగన్నాథ దేవాలయంలో నిజాం సర్కార్ మరియు రాజ్ బదూర్ బగ్గీలో సందర్శిస్తారు, అయితే రథ్ యార్ట వారు పూజలు చేయడానికి ఉపయోగిస్తారు మరియు వారు ప్రతి సంవత్సరం శ్రీ జగన్నాథ స్వామికి నైవేద్యాన్ని ఉపయోగిస్తారు. ప్రస్తుతం నైజాం కుటుంబ సభ్యులు కూడా జగన్నాథ స్వామి ఆశీస్సులు తీసుకోవడానికి వస్తున్నారు. యొక్క గురువు జగన్నాథ్ దావర మఠం  1875 నుండి జగనాథ్ దాస్‌రామ్ తాల్ దాస్ మహర్జ్ మహంత్రా దాస్ వాసు దేవ్ దాస్ రఘువీర్ దాస్ మహర్జ్ జై దేవ్ దాస్, లు, ఈ వేడుకలకు హాజరవున్నట్లు, విజయ్ కుమార్ తోట్ల, పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జగత్ ధర క్, శంకర్ కొల్లాల, టం పు శర్మ,, శివశంకర్ పాల్గొన్నారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటానికి సిద్ధం కండి

## తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

## తిమ్మాపూర్ అభివృద్ధి కోసం బీజేపీ కార్యాచరణ

## బిజెపి నేతలు రంగు భాస్కరాచారి, ఇనుగోండనాగేశ్వర్ రెడ్డి



తిమ్మాపూర్,జూలై 15(వాయిస్ టుడే): ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు,420 హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా ప్రజలను వంచించే ఎజెండాతో పాలన సాగిస్తోందని, రెండు పార్టీలు ఒక్కటేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తిమ్మాపూర్ మండల శాఖ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తపల్లిలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగు భాస్కరాచారి, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి, పోరాటానికి సిద్ధం కావాలని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల కార్యవర్గ సమావేశంలో ప్రధానంగా తిమ్మాపూర్ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ వరకు తిమ్మాపూర్ మండల అభివృద్ధిని అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా పట్టించుకోలేదని, నియోజకవర్గం దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ రాజకీయ తీర్మానం ప్రవేశ పెట్టింది. తిమ్మాపూర్ మండలంలోనిఅన్ని గ్రామాల్లో శాశ్వత ప్రాతిపదికన పంట కొనుగోలు కేంద్రాలను,అత్యాధునిక వసతులతో కూడిన మార్కెట్ యార్డును మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి.కూరగాయల సాగులో కోతుల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి.రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు,సబ్సిడీలను అందించాలి. ఎల్ఎండి పరిధిలోని ఫిలిగ్రీ ట్రైనింగ్ సెంటర్ ను వెంటనేవినియోగంలోకి తెచ్చి,కళాకారులకు ఉపాధి కల్పించాలి. సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండేలా,పారదర్శకమైన ఇసుక పాలసీని తీసుకురావాలి.మండలంలోని అవసరాలకు రూ.1000 ధరకే ఇసుకను అందించాలి. ఎల్ఎండి కాలనీ సమీపంలో ఫిష్ మార్కెట్, చేపల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి.ఎల్ఎండి కాలనీ పరిధిలోని ప్రభుత్వ భూమిని నిరుపేదలకు కేటాయించి,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించాలి.దశాబ్దాలుగా ఆగిపోయిన పవర్ ప్రాజెక్ట్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. లేనిపక్షంలో భూములను రైతులకు తిరిగి అప్పగించాలి. మండల ప్రజల మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలి. ప్రమాదాలను నివారించేందుకు కరీంనగర్ హైదరాబాద్ రాజీవ్ రహదారిలో అలుగునూర్ నుండి గుండ్లపల్లి వరకు స్పీడ్ లిమిట్,స్టాపర్లు,మరియు సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా,తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలి.గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నారు.గ్రామాల్లో నాణ్యమైన రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి కేంద్ర నిధులు పుష్కలంగా అందుతున్నాయి. గ్రామాల్లో ఈజీఎస్ పథకం కింద మంజూరైన భారీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించింది.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగడుతూ,కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లడమే లక్ష్యంగా బీజేపీ తిమ్మాపూర్ మండల శాఖ కార్యాచరణ ఉండబోతుందని మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మాజీ మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి,జిల్లా ఈసీ మెంబర్ సంపత్,మండల ప్రధాన కార్యదర్శి జి.తిరుపతిరెడ్డి,గొల్లపల్లి సర్పంచ్ సౌజన్య కిషోర్,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్,ఎలుకపల్లి స్వామి, పటాకుల చోక్కయ్య,బుర్ర శ్రీనివాస్ గౌడ్, జాడి రాజు,బోనాల మోహన్,ఓదెలు,కిన్నెర అనిల్,చింతం లక్ష్మణ్,ప్రదీప్ రెడ్డి, కన్నంసాయి కృష్ణ,అజయ్,ప్రేమ్ చంద్, రాఘవరెడ్డి,రామిడి మహేందర్ రెడ్డి,శ్రీను,సుగుణాకర్,ఓంకార్, వెంకటేష్,జక్కోజు అనిల్,సంపత్, రాజు,బూత్ అధ్యక్షులు,శక్తి కేంద్ర ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థ బలోపేతం సర్కార్ లక్ష్యం

## సహకార సంఘ నూతన భవనం ప్రారంభోత్సవంలో కవ్వంపల్లి



తిమ్మాపూర్,జూలై 15(వాయిస్ టుడే): రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థ బలోపేతానికి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,గ్రామీణ ప్రాంతాల్లో సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నదని చెప్పారు.రైతులకు మెరుగైన సేవలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.నూతన భవనం ద్వారా రైతులకు ఒకే చోట రుణాలు,వ్యవసాయ సంబంధిత సేవలు, సంక్షేమ పథకాల అమలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.రైతులు సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అనంతరం భవనంలోని కార్యాలయ గదులను పరిశీలించి, అధికారులు రైతులకు పారదర్శకంగా,వేగవంతంగా సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట ఖజానా ఖాళీ అయ్యిందని, ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నదని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేందుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండ నిలవాలని కోరారు.బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు.వంట గది శుభ్రత, వంటల్లో శుచి గురించి వంటవాళ్లను అడిగి తెలుసుకోవడమే కాకుండా తగు సూచనలు చేశారు.బెజ్జంకి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు.అంతకు ముందు ఆయన ముత్తన్నపేట గ్రామంలో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.నిర్ణీత గడువులోగా ఆయా సీసీ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేయించాలని,పనుల నాణ్యతను పర్యవేక్షించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్,జిల్లా పార్టీ కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్ సహకార సంఘ డైరెక్టర్లు,అధికారులు పాల్గొన్నారు.

# 3 నెలల్లో యూసీఎఫ్ పనులు షురూ

## రూ.840 కోట్లతో కరీంనగర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతాం

## అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి



కరీంనగర్,జూలై 15(వాయిస్ టుడే): రాబోయే 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం మంజూరు చేసిన రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులన ప్రారంభిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఆయా నిధులతో కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మించడంతోపాటు స్కై వాక్ లు,ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తామని పేర్కొన్నారు.కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు,స్థానిక కార్పొరేటర్లతో కలిసి 47వ డివిజన్ లోని రాంనగర్ సిద్దార్థ స్కూల్ సమీపంలో రూ.50 లక్షలవ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 62వ డివిజన్ శ్రీరామ బుక్ స్టాల్ లేన్ నుండి మోర్ సూపర్ మార్కెట్ వరకు రూ.98 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్థానికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి(యూఐడీఎఫ్) కింద కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ కు మంజూరు చేసిన రూ.50 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు మేయర్,డిప్యూటీ మేయర్,స్థానిక కార్పొరేటర్లతో కలిసి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది.మరో 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం ఇచ్చిన రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులను కూడా ప్రారంభించబోతున్నాం. ఇచ్చిన మాట ప్రకారం కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించిన 100 రోజుల్లోనే యూడీఎఫ్ నిధులను తీసుకొచ్చిన.మాపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం.సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా.మీకు తెలుసు.గతంలో నిధుల్లేక ఇబ్బందులు పడేవాళ్లం. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వలేని దుస్థితి.ఇయాళ గల్లా ఎగరేసుకుని అభివృద్ధి పనులు చేయించే సత్తా కార్పొరేటర్లకు వచ్చింది.ప్రజలు ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించడంతో ప్రధాని వద్దకు వెళ్లి కరీంనగర్ కు ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలని కోరుతున్నాం. దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే యూసీఎఫ్ ఫండ్ ఇస్తే ఆ జాబితాలో కరీంనగర్ కూడా చేరింది.ఇప్పటికే స్మార్ట్ సిటీ కింద 900 కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దినం.ఇవిగాకుండా అమ్రుత్ 1, 2 కింద 279 కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అట్లాగే అర్బన్ డెవలప్ మెంట్ ఫండ్ కింద రూ.50 కోట్లు వచ్చినయ్.వాటితో గల్లీల్లో రోడ్లు,ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినం.తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం కేంద్రమే పూర్తిగా 156 కోట్లను మంజూరు చేసింది.శరవేగంగా పనులు జరుగుతున్నాయి.తాజాగా 840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ రూపురేఖలే మారబోతున్నాయి.కరీంనగర్ లో మోడల్ రోడ్లను నిర్మిస్తాం.స్కై వాక్ లు,ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను నిర్మిస్తాం,నాన్ మోటరైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ (మోటార్,ఇంధనం ఉపయోగించే రవాణా వాహనాలు) వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తాం. కరీంనగర్ శివారు ప్రాంతాల్లోని గల్లీగల్లీలో సీసీ రోడ్లను నిర్మిస్తాం.అభివృద్ధిలో తెలంగాణలోనే కరీంనగర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడంతోపాటు సుందర నగరంగా మార్చబోతున్నాం.యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ లో పార్కింగ్ సమస్య లేకుండా రూ.25 కోట్లతో శాశ్వత పరిష్కార పనులకు శ్రీకారం చుట్టినం.రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తున్నా.ఇక కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లు తీసుకొచ్చిన.రోడ్ల నిర్మాణం కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం.దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.అతి త్వరలో కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తాం.గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణ పనులకు సైతం అతి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నాం. రాబోయే రోజుల్లో కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా, అభివృద్ధి చేస్తా.కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి లో అగ్రగామిగా,ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నా శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తున్నా అన్నారు.

# దివ్యాంగులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 15: నిర్మల్ పట్టణ అయిన్ కంటి ఆసుపత్రిలో సుమారు వందకు పైగా దివ్యాంగులకు బుధవారం ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా స్పందన దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇసాక్ అలీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి దివ్యాంగులు కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గురువారం కూడా ఉచిత కంటి వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు. ఇందులో డాక్టర్లు జుబెర్ కాశిఫ్, సిబ్బంది మసి ఉద్దీన్, చందు, నర్సయ్య దివ్యాంగులు శివకుమార్ హనుమంతు, భగవాన్, రియాజ్, వసీమ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# గాంధేయ మార్గంలో పోరాడుదాం

## మాదిగలు మాకు శత్రువులు కారు : డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్

## నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు పిలుపునిచ్చారు



నల్గొండ జులై 15 (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి ): ఎస్సీ వర్గీకరణతో పూర్తిగా ఉనికి కోల్పోయిన మాల సామాజిక వర్గం తెలంగాణ ఆంధ్రాలో వెంటిలేటర్ పై ఉన్న మాల సామాజిక వర్గ ఉనికి నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ గొంతు కోసింది అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి ఎస్ రత్నాకర్ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల పై దేశవ్యాప్తశీగా రాజకీయ కుట్ర జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పార్లమెంట్లో చట్టం చేసేంతవరకు నిరంతరం శాంతియుత పోరాటం కొనసాగుతుంది అని పిలుపునిచ్చారు. మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, వర్గీకరణ కు బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో 1-2 కి బెనిఫిట్ జరుగుతోంది, ఇది కూడా అధికారిక లెక్క కాదు,ఈ వందలో యిద్దరికిచ్చే ఈ ఫలాలను, సమన్యాయం, సామాజిక న్యాయం పేరుతో దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అలాగే ఈ రెండు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను.

## సామాజిక న్యాయం దళితులకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమేనా ఈ దేశ సంపదలో అక్కర్లేదా?

మోడీ చంద్రబాబు రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవుల విషయంలో సామాజిక న్యాయం అక్కర్లేదా? మాల వర్గం పై కుట్ర చేస్తుంటే , ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రభుత్వాలు ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తూ ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రాల్లో మన కులం తన ఉనికిని కోల్పోయింది , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా ఈ కార్యక్రమంలో బీరం సతీష్ కుమార్, ఈద అంజయ్య,, మానే కాశయ్య, బోగరి విజయ్ కుమార్, అనిమల్ల నరహరి నానీ, చిన్నా తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు లేకుంటే బతికున్న మనుషి లేనట్టే

## బిఆర్ఎస్ 14,15 వ డివిజన్ ఇన్చార్జి భూక్యా తిరుపతి నాయక్

కరీంనగర్,జూలై 15(వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటరు నమోదు మరియు సవరణల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలను (హెల్ప్ డెస్కలను) ఏర్పాటు చేశామని మాజీ మంత్రి,ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు నగరంలో 14 డివిజన్లో గల పద్మానగర్లో బస్తీ దావకాన చౌరస్తా వద్ద బి.అర్.ఎస్ ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆర్ (ప్రత్యేక ఓటర్ సవరణ) సహాయ కేంద్రాలను 14వ డివిజన్ కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ మాజీ వైస్ ఎంపీపీ భూక్యా తిరుపతి నాయక్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గడ్డి ప్రదీప్,భూక్య తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేయడమే వీటి ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వ యంత్రాంగం డివిజన్లో 30 నుంచి 40శాతం మాత్రమే ఓటరు సవరణ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ఆగస్టు 03 లోపు మిగిలిన ప్రక్రియను ముగించాల్సి ఉందని, ఆన్లైన్ సర్వర్లు సరిగ్గా పనిచేయక పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ స్వయంగా రంగంలోకి దిగి,హెల్ప్ కేంద్రాల ద్వారా ప్రజలకు ఆఫ్లైన్లో దరఖాస్తులను పూర్తి చేసేందుకు ఉచిత సేవలు అందిస్తోందని. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలి అని పిలుపునిచ్చారు.ఎస్ఐఆర్ లో పాల్గొని తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని లేకుంటే ఓటు హక్కు కోలిపోయే ప్రమాదం ఉందని ఓటు హక్కు లేకుంటే బతికున్న లేనట్టేనని అందుకోసం ప్రతి ఒక్కరు తమ విధిగా ఓటు హక్కు నమోదు ఎస్ఐఆర్లో పాల్గొని దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 14,15 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ బిఎల్ఏలు శశిధర్ కిట్టు,వంకాయల రాజు,కళ్యాణ్ పరుశురాం,శ్రీనివాస్ రెడ్డి,రంగ శీను,వినోద్,ఆయా డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
గురువారం 16 జూలై 2026

# యాస మన అస్తిత్వపు స్వరం



యాసను చూసి మనిషిని కొలవకు...!ఎందుకంటే.యాస వెనుక ఒక ఊరి ఊపిరి ఉంటుంది. ఆ ఊరి మట్టి పరిమళం ఉంటుంది. ఆ మట్టిలో తరతరాల మమకారం ఉంటుంది.ఆ మాటల్లో మనసుల మధురం ఉంటుంది.!

పుస్తకాల్లో భాషకు అక్షరాల అందం ఉంటే.పల్లె పెదవుల పలుకుల్లో జీవన గంధం ఉంటుంది.! గ్రంథాల్లో వ్యాకరణం ఉంటే.గ్రామీణ యాసలో అనుభవాల ఆభరణం ఉంటుంది!

అది బడిలో బోధించిన భాష కాదు.అమ్మ ఒడిలో ఆలపించిన ఆప్యాయ గీతం.నాన్న నుదుటి చెమటలో నిండిన జీవన జ్యోతి. రైతు నేలతో పలికిన పచ్చని మాట.కూలీ కష్టంలో వినిపించిన నిజమైన గీతం..!

యాసను హేళన చేయడం అంటే. ఒక మాటను కాదు.ఒక మనిషి మూలాలను మట్టుబెట్టడం. అతని ఊరి గౌరవాన్ని గాయపరచడం. అతని జ్ఞాపకాల జాడలను చెరిపివేయడం.!ప్రతి యాస వెనుక ఒక యుగం ఉంటుంది.ప్రతి పలుకు వెనుక ఒక అనుభవం ఉంటుంది. ప్రతి మాటలో ఒక మనిషి మనసు ఉంటుంది.ప్రతి స్వరంలో ఒక సంస్కృతి శ్వాసిస్తుంది.యాస మారితే మనిషి మారదు.మాట మారినా మనసు మారదు.పలుకు మారినా పుట్టిన నేల మారదు. మారేది కేవలం భాషకు వచ్చిన భిన్నమైన అందం మాత్రమే..!కాబట్టి యాసలను ఆదరిద్దాం భాషలను ప్రేమిద్దాం భిన్నత్వంలోని అందాన్ని ఆస్వాదిద్దాం.!ఎందుకంటే.భాష మనల్ని కలుపుతుంది.యాస మన మూలాలను నిలుపుతుంది. యాసను గౌరవించడం అంటే మన సంస్కృతికి శిరస్సు వంచి నమస్కరించడం మాత్రమే!

అదే నిజమైన విద్య అదే నిజమైన వినయం అదే నిజమైన సంస్కారం అదే నిజమైన నాగరికత.

**రచన: మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.**
**చరవాణి 9347042218.**



## SIR ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరికి సహకారం అందించాలి

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

**పర్వతగిరిలో BLAలు, సభ్యత్వ నమోదు, సోషల్ మీడియా కార్యకర్తలతో సమీక్ష సమావేశం**

హనుమకొండ జిల్లా, జూలై 15(వాయిస్ టుడే): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంలో ఎన్యూమరేషన్ ఫారాల భర్తీ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) ఓటర్లకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కోరారు. బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=), పార్టీ సభ్యత్వ నమోదు, సోషల్ మీడియా కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వీలైనంత త్వరగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యతను దీూాలు సమర్థంగా నిర్వహించాలని సూచించారు.

ఓటర్లకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ ఆన్‌లైన్‌తో పాటు ప్రింటెడ్ ఓటరు జాబితాల ద్వారా అవసరమైన సమాచారాన్ని అందించాలని తెలిపారు. పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల పరిధిలోని బూత్ లెవల్ ఏజెంట్ల నుంచి ూ×= ప్రక్రియ పురోగతిపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట నియోజకవర్గ ూ×=, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి మసూద్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, రంగు కుమార్, ూాజూ చైర్మన్ మనోజ్ గౌడ్, మాజీ ఎంపీపీ లూనావత్ కమల–పంతులు, మాజీ ూావీజ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, డైరెక్టర్ పట్టపురం ఏకాంతం గౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్, దేవేందర్, కుమార్‌తో పాటు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత వైమానిక దళంలో దరఖాస్తుల ఆహ్వానం

**అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



హనుమకొండ జిల్లా: జులై 15(వాయిస్ టుడే): భారత వైమానిక దళం (Indian Air Force) ఎయిర్‌మెన్ (మెడికల్ అసిస్టెంట్) మరియు అగ్నివీర్‌వాయు (కంబాటెంట్) పోస్టుల భర్తీకి ఇంటేక్ 02/2027 కోసం నియామక ప్రక్రియను ప్రారంభించిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భారత వైమానిక దళంలో సేవలందించాలని ఆమె కోరారు. ఈ నియామకాలకు సంబంధించిన ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ జూలై 6, 2026 ఉదయం 11 గంటలకు ప్రారంభమైనదని, జూలై 26, 2026 రాత్రి 11:00 గంటలకు ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ https://iafrecruitment.cdac.in ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన అగ్నివీర్‌వాయు అభ్యర్థులు నాలుగు సంవత్సరాల పాటు సేవలందిస్తారని, అనంతరం ప్రతిభ ఆధారంగా ఎంపికైన వారిలో 25 శాతం మందికి భారత వైమానిక దళంలో శాశ్వత నియామకం కల్పించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, వైద్య ప్రమాణాలు తదితర అర్హతలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని తాత్కాలిక అడ్మిట్ కార్డు పొందిన అభ్యర్థులు మాత్రమే ఎంపిక పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. హనుమకొండ జిల్లాలోని అర్హులైన యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని భారత వైమానిక దళంలో సేవలందించే అవకాశం పొందాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు.

# సర్‌ను లైట్ తీసుకుంటే ఓటు గల్లంతే..

**మీ ఓటును కాపాడుకోండి..**
**మీ భవిష్యత్తును కాపాడుకోండి**

**మీ కుటుంబ సభ్యుల ఓట్లు పోకుండా చూడండి**

**సర్ పేరుతో కొన్నిచోట్ల రాష్ట్రంలో హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది**

**హిందువులంతా జాగృతమై సర్ ప్రక్రియలో పాల్గొనాలి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపు**

**బీఎల్ఓ వద్దకు వెళ్లి ఫారమ్‌ను అందజేసిన కేంద్ర మంత్రి**

**సర్ ప్రకియ పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్**



కరీంనగర్,జూలై 15(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రజలంతా తప్పనిసరిగా ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ(సర్) ప్రక్రియలో పాల్గొని ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.'సర్ ను లైట్ తీసుకుంటే మీ ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉంది"అని హెచ్చరించారు.సర్ ప్రక్రియను ఎవరూ లైట్ తీసుకోవద్దని కోరారు. మీ ఓటును కాపాడుకోండి మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి అని పిలుపునిచ్చారు.కరీంనగర్ కు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ "సర్" ఫాంను నింపి చైతన్యపురిలోని సాధన స్కూల్ లో ఉన్న బీఎల్ఓ అధికారుల వద్దకు వెళ్లి సమర్పించారు. అక్కడే ఆన్ లైన్లోనూ ఆ వివరాలను నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సర్ ప్రక్రియ ఎలా కొనసాగుతోంది? ఎన్యుమరేషన్ దరఖాస్తులను అందరికీ పంపిణీ చేశారా? ఎంత మంది ఎన్యుమరేషన్ దరఖాస్తులను నింపి అందజేశారు? ఈ విషయంలో ఓటర్లు పడుతున్న ఇబ్బందులేమిటి? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈనెల 24లోపు ఎన్యుమరేషన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మంది ఓటర్లు మాత్రమే ఎన్యుమరేషన్ ఫాంలను అందజేశారని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ప్రజలంతా సర్ ప్రక్రియలో పాల్గొనాలి.ఆగస్టు 03వరకు సమయం ఉందని నిర్లక్ష్యం చేయకండి!చివరి రోజు కోసం ఎదురుచూడకండి.ఈ రోజే ఎన్యుమరేషన్ ఫారమ్ నింపండి. మీ ఓటును కాపాడుకోండి. అట్లాగాకుండా 'నా దగ్గర ఓటర్ ఐడీ ఉంది.నాకు ఏమవుతుందిలే" అని ఇంట్లో కూర్చుంటే రేపు ఎన్నికల రోజు పోలింగ్ బూత్‌కు వెళ్లిన తర్వాత లిస్టులో మీ పేరు గల్లంతవుతుంది.అందుకే చేతిలో ఓటర్ ఐడీ ఉంటే సరిపోదు. ఓటరు జాబితాలో పేరు ఉండాలి.అందులో భాగంగా బీఎల్ఓ మీ ఇంటికి వస్తే సహకరించండి.సర్ ఫారమ్ తీసుకోండి.వివరాలు సరిచూసుకోండి.ఫారమ్ నింపి గడువులోగా అందించండి. ముఖ్యంగా తెలంగాణ యువతను కోరుతున్నా.మీ ఫోన్‌లో గంటల తరబడి సోషల్ మీడియా చూస్తారు.రాజకీయాలపై పోస్టులు పెడతారు.ప్రభుత్వాలను తిడతారు. నాయకులను ప్రశ్నిస్తారు.కానీ మీ ఓటు లిస్టులో ఉందో లేదో ఒక్కసారైనా చూసుకున్నారా? ఓటే లేకపోతే మీ ప్రశ్నకు ప్రజాస్వామ్య బలం ఎక్కడిది? మీ ఇంట్లో అమ్మ ఓటు చూడండి.నాన్న ఓటు చూడండి.కుటుంబ సభ్యుల ఓట్లు ఉన్నాయో లేదో చూడండి. ఎందుకంటే ఓటు అంటే కాగితం ముక్క కాదు.ఓటు అంటే ప్రజల చేతిలో ఉన్న అధికారం.ఓటు అంటే ప్రశ్నించే హక్కుకు బలం.ఐదేళ్లు నాయకులు ప్రజల దగ్గరకు రాకపోయినా,ఎన్నికల రోజు మాత్రం ప్రజల దగ్గరకు రావాల్సిందే. ఎందుకు? మీ చేతిలో ఓటు ఉంది కాబట్టి.అలాంటి ఓటునునిర్లక్ష్యంతో పోగొట్టుకుంటారా? ఆలోచించాలని కోరుతున్నా.ఎవరో చూస్తారులే బిఎల్ఓ చూసుకుంటారులే పార్టీ వాళ్లు చూసుకుంటారులే అని వదిలేయొద్దు! మీ ఓటు బాధ్యత మీదే!ముఖ్యంగా ప్రతి యువకుడు "నా కుటుంబంలో ఒక్క ఓటు కూడా పోనివ్వను" అని సంకల్పంతో చేయాలి!సర్ అనేది రాజకీయ కార్యక్రమం కాదు.ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమం.ఈ రోజు సర్ ఫారమ్‌ను నిర్లక్ష్యం చేస్తే రేపు పోలింగ్ బూత్ దగ్గర పశ్చాత్తాపపడే పరిస్థితి రావచ్చు! మీ ఓటును కాపాడుకోండి.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయండి. ముఖ్యంగా కొన్ని చోట్ల సర్ పేరుతో హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోంది.మజ్లిస్ తో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ హిందువుల ఓట్లను తొలగించేందుకు కుట్ర చేస్తోంది. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదముంది. తెలంగాణలోని హిందువులంతా జాగ్రుతం కావాలని,లేనిపక్షంలో తెలంగాణలో హిందువులంతా మైనారిటీలయ్యే ప్రమాదం ఉంది.ఈ రోజు ఎన్యుమరేషన్ ఫారమ్ నింపడానికి పది నిమిషాలు కేటాయించకపోతే రేపు ఎన్నికల రోజు నా ఓటు ఎక్కడ?"అని బాధపడాల్సి వస్తుంది.అప్పుడు అధికారులను నిందించినా, వ్యవస్థను ప్రశ్నించినా కాలం వెనక్కి రాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. మీ ఓటు పోతే మీ గొంతు బలహీనపడుతుంది. మీ ఓటు ఉంటే మీ ప్రశ్నకు బలం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నాయకుడి కంటే గొప్పవాడు ఓటర్. ప్రభుత్వాల భవిష్యత్తును నిర్ణయించేది ఓటర్.రాష్ట్ర,దేశ భవిష్యత్తును నిర్మించేది ఓటర్. అలాంటి అమూల్యమైన ఓటు హక్కును నిర్లక్ష్యంతో కోల్పోవద్దు అన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మాడుగులపల్లి జూలై 15 (వాయిస్ టుడే ): బైకు అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కుప్పడం వద్ద జరిగింది. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన చామర్తి ఉపేంద్ర చారి గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని కొత్తగూడెంలో శ్రీ బాలాజీ వేర్ హౌసింగ్ లాజిస్టిక్ గోదాంలో పనిచేస్తుండేవారు. నిన్నటి రోజున అనగా మంగళవారం తన విధులు ముగించుకుని స్వగ్రామానికి వెళ్ళుచుండగా కుక్కడం శివారులోని ఎదిగా సమీపంలో ఒక బైకు ని క్రాస్ చేయబోయి అదుపుతప్పి రోడ్డుకు పక్కనే ఉన్నటువంటి సిమెంటు దిమ్మలకు తల తగిలి తీవ్ర గాయాలైనాయి. దీంతో తనను అంబులెన్స్ ద్వారా నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకు వెళ్లడం జరిగింది. తను చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందారు. మృతునికి ఇద్దరు పిల్లలు కలరు.తన భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

## జనవికాస గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయప్రకాష్**



కరీంనగర్, జూలై 15(వాయిస్ టుడే): ముగ్దూంపూర్ గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో,జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్.జయప్రకాష్ హాజరై మాట్లాడుతూ నాబార్డ్ 1982 జూలై 12న స్థాపించబడిందని తెలిపారు.గత 45సంవత్సరాలుగా గ్రామీణాభివృద్ధి, సుస్థిర వ్యవసాయం, ఆర్థిక సమగ్రత, రైతులు, మహిళలు, గ్రామీణ పారిశ్రామికవేత్తల సాధికారత కోసం నాబార్డ్ అందిస్తున్న సేవలు దేశ గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 2026 జూలై 12న జరుపుకుంటున్న నాబార్డ్ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నాబార్డ్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఆత్మనిర్భరమైన,సుసంపన్నమైన గ్రామీణ భారత నిర్మాణంలో నాబార్డ్ మరిన్ని విజయాలను సాధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నాబార్డ్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి, మత్స్యరంగ అభివృద్ధి,మహిళా సాధికారత మరియు రైతుల ఆదాయ వృద్ధికి చేపడుతున్న వివిధ కార్యక్రమాలను కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా నాబార్డ్‌తో కలిసి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి,డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్,లీడ్ బ్యాంక్ మేనేజర్ స్వశక్తి సంఘాల సభ్యులు,జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,పెద్దమ్మతల్లి ఫిషరీస్ సీఈఓ పెసరి రాజు,వెలుగు రేఖ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సీఈఓ బామండ్లపల్లి రజిత రవి,రిసోర్స్ పర్సన్ అరుణ,మోడల్ ఫిష్ ఫార్మర్ అస్లం పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మజ్లిస్ అరాచకం

**ఆటోపై హిందుత్వ నినాదం రాసుకున్నందుకు దౌర్జన్యం**

**అత్తాపూర్ పోలీసులు సైతం మజ్లిస్ నాయకులకు వత్తాసు**

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన హిందుత్వ వాదులు**

**అండగా ఉంటామని కేంద్ర మంత్రి హామీ**



కరీంనగర్, జూలై 15(వాయిస్ టుడే): ఆటోపై హిందుత్వ నినాదాన్ని రాసుకోవడమే అతను చేసిన పాపం.బండ బూతులు తిడుతూ ఆటో కవర్ ను చించేయడమే కాకుండా పోలీసు అండతో భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన హైదరాబాద్ లోని మెహిదీపట్నంలో ఆలస్యంగా వెలుగు చేసింది.వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లాకు చెందిన చంచరి భరత్ కుమార్(24) పొట్టకూటి కోసం హైదరాబాద్ కు వచ్చి ఆటో నడుపుతున్నాడు. తండ్రి చిన్నప్పుడే చనిపోయారు. నెలలో 15 రోజులు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. హైదరాబాద్‌లో ఇల్లు లేకపోవడంతో ఆటో నడిపినన్ని రోజులు హైదరాబాద్‌లోనే ఎక్కడో ఒక దగ్గర ఫుట్ పాత్‌పైన, బస్టాండ్ వద్ద పడుకోవడం, తెల్లవారుజామున సులభ్ కాంప్లెక్స్‌కు వెళ్లి స్నానపానాదులు పూర్తి చేసుకుని మళ్లీ ఆటోనడపడం,ఆ వచ్చిన డబ్బుతో ఊరికి వెళ్లి కుటుంబంతో జీవనం కొనసాగించడం భరత్‌కు నిత్యకృత్యమైంది. భరత్ హిందుత్వ వాది.అందుకే ఆటో వెనుక కవర్ పై నీ మతాన్ని మార్చుకోవడం అంటే నీ తండ్రిని మార్చుకోవడం లాంటిది, ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరూ హిందువులే జై శ్రీరామ్ అని నినాదాన్ని రాయించుకున్నారు.

అయితే 13న భరత్ ప్యాసింజర్‌ను ఎక్కించుకుని మెహిదీపట్నం నుండి జీడిమెట్లకు వెళుతుండగా మజ్లిస్ పార్టీకి చెందిన నలుగురు యువకులు ఆటోను వెంబడించారు. పిల్లర్ నెంబర్ 131 వద్ద అడ్డగించారు. బలవంతంగా భరత్‌ను ఆటో నుండి దింపి 'ఆటో వెనుక ఏం రాసినవ్ రా... ఆ స్లోగన్స్ తీసేస్తావా? లేదా?" అంటూ బండ బూతులు తిట్టడం ఆరంభించారు. నా ఆటో, నా ఇష్టం. నేను రాసిన దాంట్లో తప్పేముంది? అని అడిగితే రాయలేని భాషలో పచ్చి బూతులు తిడుతూ ఆటో కవర్ వెనుకనున్న నినాదాలను గీకేశారు. ఆటో కవర్‌ను చించి వేశారు.మళ్లీ అట్లాంటి నినాదాలు రాస్తే హైదరాబాద్‌లో ఆటో కూడా తిరగనీయబోమని, చంపేస్తామని భయభ్రాంతులకు గురి చేశారు. మళ్లీ కాసేపటికే అత్తాపూర్ పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ వచ్చింది. నేను అత్తాపూర్ ఎస్ఐని (పేరు శ్రీనివాసులు) మాట్లాడుతున్నా. ఆటోమీద అట్లాంటి స్లోగన్స్ ఎట్లా రాస్తావ్? హైదరాబాద్‌లో ఆటో తిరగాలని ఉందా? లేదా? వెంటనే స్టేషన్ కురా.నీమీద కంప్లయింట్ వచ్చింది. రాకపోతే నీ ఆటోను సీజ్ చేస్తా"అంటూ బెదిరించారు. దీంతో ఏం చేయాలో తెలియక అయోమయంలో పడిపోయిన భరత్‌కు అక్కడున్న కొందరు హిందుత్వ వాదుల వద్దకు తీసుకెళ్లారు. విషయం విన్న వాళ్లు భరత్‌కు అండగా నిలిచారు. అత్తాపూర్ పీఎస్‌కు తీసుకెళ్లి స్థానిక సీఐకి జరిగిందంతా వివరించి ఎస్ఐ శ్రీనివాసులుపై చర్య తీసుకోవడంతోపాటు భరత్‌ను బెదరించి ఆటోను డ్యామేజ్ చేసిన మజ్లిస్ నాయకులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫిర్యాదు ఇచ్చారు. భరత్‌ను వెంట బెట్టుకుని కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిశారు. జరిగిన విషయాన్ని వివరిస్తూ ఫోటోలు, వీడియోలు చూపించారు. కేంద్ర మంత్రి భరత్‌ను బాధపడొద్దు. నేను అండగా ఉంటా అని భరోసా ఇచ్చారు. హిందుత్వ సిద్ధాంతాన్ని నమ్మి ప్రజల్లోకి తీసుకెళ్లుతున్నందుకు అభినందించారు.ఆటో కవర్ డ్యామేజ్ అయిందని భరత్ చెప్పడంతో పాత ఆటో స్థానంలో కొత్త ఆటో తీసుకోవాలని, అందుకయ్యే ఖర్చును తాను చెల్లిస్తానని హామీ ఇవ్వడంతోపాటు వెంటనే కొత్త ఆటో కొనిచ్చి అందుకయ్యే డబ్బు ఇవ్వాలని అక్కడే ఉన్న సిబ్బందిని ఆదేశించారు. భరత్‌ను వేధించిన మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకునే అంశంపై హైదరాబాద్ సీపీతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**